# తీయని జ్ఞాపకం

-డి.శ్రీనివాస దీక్షితులు

సాయంత్రం లాంగ్ బెల్ కొట్టగానే కాలేజి నుంచి ఇంటికి బయల్దేరింది శ్రావణి.

ఆమె గుండె వేగంగా కొట్టుకుంటోంది. వాతావరణం కూల్‌గా ఉన్నా ఆమె ఒళ్ళంతా చెమటతో తడిసిపోతోంది. ఎంత వేగంగా నడుద్దామన్నా అడుగులు ముందుకు పడటం లేదు.

"శ్రావణీ! నేను రాసిన లెటరు చదివావా?" ఆమె వెనకాలే నడుస్తూ ఆత్రుతగా అడిగాడు ఆదిత్య.

ఆ ప్రశ్నకి ఒక్కసారి ఉలిక్కిపడింది శ్రావణి. అతనికి జవాబు చెప్పకుండా తల వంచుకునే మరింత వేగంగా నడవటం ప్రారంభించింది.

"ప్లీజ్! చెప్పు శ్రావణీ! నా లెటరు చదివావా? లేదా? ప్చ్... అది మామూలు లెటరనుకున్నావా? రెండ్రోజులు... రెండ్రోజులు కూర్చుని ఎంతో కష్టపడి రాశాను. నిన్ను మొదటిసారిగా చూసినప్పటి నుంచీ నా మనసులో రూపుదిద్దుకున్న భావాలన్నీ రాశాను. ఆ అద్భుత క్షణంలో కలిగిన నా హృదయ స్పందన రాశాను" ఉద్వేగంతో అన్నాడు ఆదిత్య.

అతని మాటల్ని వినే స్థితిలో లేదు శ్రావణి. అయినా అతను వదల్లేదు.

"ప్లీజ్! శ్రావణీ! వన్ మినిట్ ఆగు శ్రావణీ! నా మాటవిను! నన్ను అర్థం చేసుకో శ్రావణీ! నిన్న క్లాసులో ఎవరూ చూడకుండా ఆ లెటర్ నీ ఇంగ్లీషు నోట్‌బుక్‌లో పెట్టాను..." అంటూ ఆగిపోయాడు ఆదిత్య.

శ్రావణి ఫ్రెండ్ అమల వచ్చి కలిసింది.

"ఏంటేఁ నాకు చెప్పాపెట్టకుండా వచ్చేశావు? నీ కోసం కాలేజీ అంతా వెదికొస్తున్నానే. అవునూఁ ఏంటీ ఆదిత్య నీ వెంట పడుతున్నాడు? అతని వాలకం చూస్తుంటే నాకేదో అనుమానంగా ఉంది. ప్రేమ పేరుతో అతను మనలాంటి కొత్తగా కాలేజీలో చేరిన ఆడపిల్లల్ని వలవేసి పట్టుకుని సిగరెట్ పీకల్లా ఊది పారేసే రకమనిపిస్తోంది. డబ్బున్నవాళ్ళ పిల్లలంతా ఇంతేలే! వీళ్ళకి మనలాంటి మధ్యతరగతి వాళ్ళం బలవుతుంటాం. నిన్నుచూస్తే ఆడదాన్నైన నాకే గుబులు గుబులుగా ఉంటుంది. మగ పిల్లల సంగతి వేరే చెప్పాలా? ఆడదాన్ని చూసినా అర్థాన్ని చూసినా బ్రహ్మకైన పుట్టు రిమ్మతెగులు. క్లాసులో అతను రోజూ నీ వంక అదే పనిగ చూస్తుంటాడు. నువ్వది గమనించావా?" గొంతు బాగా తగ్గించి శ్రావణికి మాత్రమే వినబడేట్టు అడిగింది అమల.

"ఆఁ ఆఁ" అంది శ్రావణి తడబడుతూ.

"ఏది ఏమైనా మన లిమిట్స్‌లో మనం ఉండటం మంచిదే! ఆడదాని బతుకు అరిటాకు వంటిది. ముల్లు వచ్చి అరిటాకు మీద పడ్డా, అరిటాకు వచ్చి ముల్లు మీద పడ్డా అరిటాకుకే మోసం! గుర్తుపెట్టుకో. ఇక నేనుంటానే" అంటూ అమల తన ఇల్లు రావటంతో ఆగిపోయింది.

అక్కడికి నాలుగిళ్ళవతలే శ్రావణి ఇల్లు.

శ్రావణి ఇంటికొచ్చి సరాసరి తన రూంలోకి వెళ్ళింది. షెల్ఫ్‌లో బుక్స్ పడేసి వచ్చి మంచం మీద కూలబడింది.

ఏదైనా సమస్య వస్తే బామ్మ దగ్గరికెళ్ళి చెప్పుకోవటం శ్రావణికి చిన్నప్పటి నుంచీ అలవాటు. ఎంత పెద్ద సమస్యనైనా సరే ఇట్టే తీర్చేస్తుంది బామ్మ. అమ్మానాన్నల కంటే బామ్మ దగ్గరే శ్రావణికి చనువెక్కువ. కానీ... ఈ విషయం బామ్మకెలా చెప్పాలి? బట్టలు కుట్టించుకోవటం, గాజులూ, పూలూ కొనుక్కోవటం లాంటిది కాదీ విషయం. అందుకే తటపటాయిస్తోంది శ్రావణి.

తల్లికీ విషయం తెలిస్తే వెనకా ముందూ ఆలోచించకుండా చదువు మానిపించేస్తుంది. అందుకే తల్లికీ విషయం చెప్పకూడదనుకుంది శ్రావణి.

సమస్యని చూసి భయపడితే అది మరింతగా భయపెడుతుంది. ప్రతి సమస్యకీ జనన మరణాలుంటాయంటారు. అందుకే పుట్టిన సమస్యని ఎలా తుంచెయ్యాలో ఆలోచించాలి కానీ దాన్ని చూసి భయపడకూడదు.

శ్రావణి తనకి తానే ధైర్యం చెప్పుకుంది.

అంతలో ఏదో గుర్తొచ్చి లేచి వెళ్ళి షెల్ఫ్‌లోంచి ఇంగ్లీష్ నోట్స్ తీసింది. గబగబా పేజీలు తిప్పింది. మడత పెట్టిన తెల్లటి కాగితం కనిపించింది.

"ఇది కచ్చితంగా ఆదిత్య లెటర్" అనుకుంటూ దాన్ని చదవకుండానే ముక్కలు ముక్కలుగా చింపి ఉండగా చుట్టి కిటికీలోంచి బైటికి విసిరేసింది శ్రావణి.

అప్పటికి కాని ఆమె మనసు కుదుట పడలేదు.

ఆదిత్య గురించి ఆలోచిస్తూనే మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంది శ్రావణి. ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు కానీ తల్లి చివాట్లకి మెలకువ వచ్చింది.

"జ్యేష్ఠాదేవి నిన్ను ఆవహించిందా ఏవిఁటే! లేకపోతే వేళకాని వేళ ఈ నిద్రేవిఁటే! రోజురోజుకీ మరీ అయో మయంగా తయారవుతున్నావు. శుచీ.. శుభ్రం బొత్తిగా లేకుండా పోతోంది. మా కాలంలో అయితే ఇలా ఉంటే తన్ని తగలేసేవాళ్ళు. లే! లే! ఈ కాఫీ తాగు!" అంటూ కాఫీ గ్లాసు స్టూలు మీద పెట్టి వంటగదిలోకి వెళ్ళిపోయింది శ్రావణి తల్లి సర్వలక్ష్మి.

కాఫీ తాగి కాస్త రిలాక్స్ అయింది శ్రావణి.

ఎంత వద్దనుకున్నా ఆదిత్య గురించి ఆలోచనలు కందిరీగల్లా ముసురుతూనే ఉన్నాయి.

బుద్ధిగా చదువుకుని మగపిల్లల్లాగా మంచి ఉద్యోగం చెయ్యాలని శ్రావణి ఆశ.

తన ఆశని తుంచెయ్యటానికి ఈ ఆదిత్య ఒకడు తయారయ్యాడు అనుకుంది శ్రావణి.

టెన్త్ ఫస్ట్ క్లాసులో ప్యాసయింది శ్రావణి.

"శ్రావణీ! నీకు అన్ని సబ్జక్టుల్లో మంచి మార్కులు వచ్చాయమ్మా! ఇలాగే కనక చదివితే నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది. బాగా చదువుకో!" టెన్త్ మార్కుల లిస్టు చేతికిస్తూ హెడ్ మాస్టరు చెప్పిన మాటలు ఆమెకి గుర్తొచ్చాయి.

శ్రావణికి హెడ్‌మాస్టర్ గారి మాటంటే బాగా గురి. దానికితోడు చదువుకోవాలనే ఆసక్తి కూడా ఉంది.

స్కూలు నుంచి వస్తూనే తండ్రి దగ్గరికి చేరింది శ్రావణి. టెన్త్ మార్కులు చూపించింది. హెడ్ మాస్టర్ అన్న మాటలు కూడా చెప్పింది.

"నా ఫ్రెండ్స్ అందరూ కాలేజీలో చేరుతున్నారు నాన్నా. నేనే కూడా... చేరతాను" అంది.

"అలాగే చేరమ్మా" అన్నాడు తండ్రి.

తండ్రీ కూతుళ్ళ మాటలు వింటూనే వంటగది లోంచి గబగబా ముందు గదిలోకొచ్చింది సర్వలక్ష్మి.

"ఆడపిల్లలకి చదువులెందుకండీ? ఇప్పటివరకూ చదివింది చాలు! ఎక్కువ చదివినా తంటానే. బాగా చదువుకున్న అల్లుణ్ణి తేవాలంటే బోలెడు కట్నాలివ్వాలి. తాత ముత్తాతల ఆస్తులేం లేవు మనకి. "ఆడపిల్ల పెళ్ళి అడుగు దొరకని బావి అంతం చూసేవే అని మా అమ్మ ఎప్పుడూ అంటూండేది. కాస్త వంటా- వార్పూ నేర్చుకోమనండి" అంటూ కన్నబిడ్డ చదువుకి అడ్డు పడింది సర్వలక్ష్మి.

"ఆడపిల్లయినా మగపిల్లాడయినా మనకున్నది అదొక్కతే కదా! అదేమీ కాని కోరికేం కోరడంలేదు కదా! చదువుకుంటానంటోంది. టెన్త్‌లో మంచి మార్కులు తెచ్చుకుంది. నీ కాలం వేరు... ఈ కాలం వేరు. నీ కాలంలో ఇల్లే తీర్థం, వాకిలే వారణాసి, కడుపే కైలాసం. కాని ఇప్పుడో ఆడపిల్లలు కూడా బాగా చదువుకుని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు"

## అస్థిత్వం

ఇప్పుడేమీ జ్ఞాపకం రావటం లేదు
ఇదో రకమయిన జబ్బేమో.., ఏమో..,
కొద్దికాలంగా..,
నా ప్రపంచం నుండి మరో ప్రపంచానికి
ఏ మాత్రం అనుమతి లేకుండా
నాకే తెలియని విధంగా ప్రవేశించినట్లు గుర్తు..,

ఇక్కడేమీ పలికిన జ్ఞాపకం లేదు
ఇదో రకమయిన పలవరింతేమో.., ఏమో..,
కలల చిత్రపటం నుండి
హృదయ మైదానంలోని ఆశల సౌధాల
శిఖరాల్లోకి
నిర్భయంగా.., నిరాడంబరంగా..,
నిరలంకారంగా.., నడుస్తున్నట్లు గుర్తు..,

ఇక్కడేమీ కూర్చున్న గుర్తులేమీ లేవు
ఇదో రకమయిన మానసిక స్థితేమో.., ఏమో..,
ప్రయాణ వేగంలో
ఎదురుగాలికి వెనక్కు వంగిపోతూ కనిపించే
చెట్లను అనుకరిస్తూ
గాయపడే క్షణాలనుండి
ఎగసిపడే మకుటాల వైపు
ప్రయాణిస్తున్నట్లు గుర్తు..,

ఇక్కడ నేనున్న ఛాయలేం లేవు
ఇదో రకమయిన జీవితమేమో.., ఏమో..,
అల్లాడుతున్న అంతరాత్మ నుండి
అల్లనల్లన కదిలే ప్రకాశంతో
అస్థిత్వం ఆసరాగా
మానవత్వ మనోరూపంతో
నేను.., పూర్తిగా కలిసిపోతున్నట్లు గుర్తు.

-శైలజామిత్ర

అంటూ నసిగాడు భర్త పరంధామయ్య.

భర్త మాటలకి మెత్తపడకపోగా శ్రావణి చదువుకి కామా కాకుండా ఫుల్‌స్టాప్ పెట్టించి పెళ్ళి చేసి పంపించాలని చూస్తోంది సర్వలక్ష్మి.

ఆమె పట్టుబడితే ఉడుంపట్టే. ఒట్టి మొండి ఘటం. ఎవరి మాటా వినదు... ఒక్క బామ్మ మాట తప్ప!

"అమ్మ పెట్టా పెట్టదు. అడుక్కు తిననివ్వదు" అని మనసులో అనుకుంటూ పరంధామయ్య నిస్సహాయంగా కూతురి వంక చూశాడు.

ఇక లాభం లేదని గ్రహించిన శ్రావణి వెంటనే వెళ్ళి బామ్మని ఆశ్రయించింది.

## చెట్లకు నమస్కరిస్తున్నాను

**త**మ ఆకుల అందాల పురులు విప్పి
నాట్యం చేస్తూ
మయూరాలను మరపిస్తాయి

తమ విశిష్ట సర్వాంగ సంపత్తులను
త్యాగం చేస్తూ
దానకర్ణుడిని తలపిస్తాయి

తమ రంగు రంగుల పూల సొబగులను
ప్రదర్శిస్తూ
హరివిల్లులను మరపిస్తాయి

అమృత ఫలాల గోరుముద్దలు తినిపిస్తూ
పసిపిల్లల్లాంటి పిట్టమ్మలను
కొమ్మల భుజాలపై మోస్తూ
అమ్మలను తలపిస్తాయి

నోరు వాయి లేకపోయినా
గుండెల నిండా ప్రేమలను నింపుకుని
స్వేదం చిందించే శ్రామికులకు
నీడల ఒడులు పరిచి సేద తీరుస్తాయి
జగతి నిండా పరుచుకున్న మురికిని
ప్రాణవాయువుతో కడిగి శుభ్రంచేసి
నేలను నివాసయోగ్యం చేస్తాయి

ఇలా ఎన్నో ఎన్నెన్నో విధాలుగా
జీవకోటికి సేవలందిస్తూ
భువిపై వెలసిన దేవతల్లాంటి చెట్లకు
చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

-జి. నీలకంఠం

బామ్మ వయసులో పాతకాలం మనిషే కానీ మనసు మాత్రం కాలంతో పాటు మారేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

బామ్మ రంగ ప్రవేశం చేసి నయానా భయానా కోడలిని వప్పించింది. ఆమె పెట్టిన సవాలక్ష షరతు లన్నింటినీ శ్రావణి తరఫున బామ్మే వప్పేసుకుంది.

ఇంత తతంగం జరిగాకనే శ్రావణి ఇంటరులో చేరింది.

"వారం రోజుల్నుంచీ రోజూ సాయంకాలం కాలేజి అయిపోగానే ఆదిత్య నా వెంటే ఎందుకు పడుతున్నాడు? నాతో మాట్లాడాలని ఎందుకు ప్రయత్నిస్తున్నాడు? అసలు అతను మంచివాడేనా?.. అయినా అతని మంచితనంతో నాకేం పని? ఒకవేళ అతను మంచివాడైతే ఆ లెటరు నా నోట్స్‌లో ఎందుకు పెట్టాడు? అది నోటితో చెప్పకూడని విషయమా? అసలు లెటరులో ఏం రాశాడో? చదివితే బాగుండేది! ఆఁ... ఏదో సినిమాలో ఎవరో హీరో చెప్పిన డైలాగులే కొద్దిగా మార్చి రాసి ఉంటాడు. కాలేజిలో అంత మంది అమ్మాయిలుండగా అతను నా వెంటే పడాలా? అంతా నా బ్యాడ్ లక్!"...

ఇలా రకరకాలుగా సాగుతున్న ఆమె ఆలోచనలు ఎంతకీ తెగటంలేదు.

ఇక లాభం లేదని శ్రావణి లేచి హాల్లోకెళ్లింది.

అక్కడ సోఫాలో కూచుని టి.వి. చూస్తోంది బామ్మ. ఏదో భక్తి సీరియల్ వస్తోంది.

మెల్లగా బామ్మ పక్కన చేరింది శ్రావణి.

"ఏమ్మా! అలా ఉన్నావు?" శ్రావణిని అడిగింది వీపు నిమురుతూ బామ్మ.

బామ్మని చూడగానే అప్రయత్నంగా శ్రావణి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. బావురుమని ఏడవాలనిపించింది. కాని తమాయించుకుని "బామ్మా! ఆడదైపుట్టే కంటే అడవిలో మానై పుట్టటం మేలు" అంది శ్రావణి విరక్తిగా.

"ఏంటే! పిచ్చితల్లీ! నీ కొచ్చిన కష్టమేమిటో ముందు చెప్పు. ఇలా కన్నీళ్ళు పెట్టుకుంటే కష్టాలు తీరిపోతాయా? పెద్దదాన్ని నేనున్నా కదా!" శ్రావణిని సముదాయిస్తూ అంది బామ్మ.

బామ్మ మాటలు వింటూంటే శ్రావణికి కొండంత ధైర్యం వచ్చింది.

"బామ్మా! నాకు పెద్ద కష్టం వచ్చిపడిందే!" అంటూ ప్రారంభించి ఆదిత్య వ్యవహారమంతా పూసగుచ్చినట్టు

బామ్మకి చెప్పేసింది శ్రావణి.

అంతా విన్నాక బామ్మ "ఓస్! ఇంతేనా!" అన్నట్టు చిద్విలాసంగా ఒక నవ్వు నవ్వింది.

"ఉపాయం చెప్పవమ్మా అంటే ఉరితాడు తెచ్చుకో అందట వెనకటికి నీలాంటిది. నవ్వటం కాదే బామ్మా! నా సమస్య తీరే ఉపాయం చూడు" కోపంగా అరిచింది శ్రావణి.

"శ్రావణీ! కొన్ని సమస్యల్ని నేర్పుగా ఓర్పుతో పరిష్కరించుకోవాలి. అంతేకానీ అల్లరి చేసుకోకూడదు. మూడో కంటికి తెలియనివ్వకూడదు. ఆలోచనలతో, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే సమస్యలన్నీ తేలిగ్గా తీరిపోతాయి" అంటూ హితవు పలికింది బామ్మ.

"ఎలా తీరతాయి?"

"ముందు ఆ అబ్బాయి మనసులోని విషయం ఏమిటో సూటిగా అడిగి తెలుసుకో. రేపే నువ్వు ధైర్యంగా అతనితో మాట్లాడి ఆ విషయాలు నాకు చెప్పు" అంది బామ్మ.

శ్రావణి తలూపింది.

❖ ❖ ❖

మర్నాడు సాయంకాలం.

లాంగ్ బెల్ కొట్టగానే కాలేజిలోంచి మెల్లగా నడుస్తూ బయటికొచ్చింది శ్రావణి. ఆమె ఊహించి నట్టుగానే వెనకాలే వచ్చి కలిశాడు ఆదిత్య.

"శ్రావణీ! నా లెటర్ చదివావా?"

మళ్ళీ అదే ప్రశ్న... అదే ఆతృత.

"ఊఁ చదివాను" ఠక్కున అబద్ధం చెప్పింది శ్రావణి.

"నా మనసులోని మాట తెలుసుకున్నందుకు మెనీ మెనీ థాంక్స్" అన్నాడు ఆదిత్య.

ఆ మాటలకి శ్రావణి కొంచెం తడబడింది. వెంటనే ఆ తడబాటుని కప్పిపుచ్చుకుంటూ "నీ పద్ధతి నాకు నచ్చలేదు" అంది.

"నా పద్ధతి నీకు నచ్చలేదా? ఎందుకు? నేను నీకు బాధ కలిగించేటట్టుగా ఏమీ రాయలేదే" అన్నాడు ఆదిత్య.

ఇక మాటల్ని ఎలా పొడిగించాలో శ్రావణికి అర్థం కాలేదు. అందుకే అక్కడుండటం తనకి శ్రేయస్కరం కాదని గుర్తించి అక్కణ్ణుంచి తప్పించుకుపోయేందుకు రెండడుగులు ముందుకు వేసింది.

"శ్రావణీ! కొంచెం ఆగు! నువ్వసలు నా లెటర్ చదివావా? నిజం చెప్పు!" అని నిలదీశాడు ఆదిత్య.

శ్రావణి నిలబడిపోయింది.

"శ్రావణీ! కాలేజీ కుర్రాళ్ళందరూ రాసే లవ్ లెటరనుకుని నా లెటర్ చదవకుండా చించి పారేసి ఉంటావు. అవునా?" రెట్టించి అడిగాడు ఆదిత్య.

శ్రావణి మాట్లాడకుండా తలవంచుకుని నిల బడింది.

"నీ మాటల్లో తడబాటు చూసి నువ్వు నా లెటరు చదవలేదని ఊహించాను. నిజమా? కాదా?" మొహం లోకి సూటిగా చూస్తూ అడిగాడు ఆదిత్య.

శ్రావణి తప్పు వప్పేసుకుంది.

"శ్రావణీ! ఎవరినైనా అర్థం చేసుకోవడమే కష్టం. అపార్థం చేసుకోవడం చాలా తేలిక. నిన్ను నేను మొదటి నుంచీ నా సొంత చెల్లెలిగా భావిస్తున్నాను... తెలుసా? నువ్వు మొదటిసారిగా నీ ఫ్రెండ్స్‌తో కలిసి క్లాస్ రూంలోకి అడుగు పెట్టినప్పుడు నిన్ను చూడ గానే.. ఆరేళ్ళ క్రితం.. మా ఊళ్ళో జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో నా కళ్ళముందే.. నిలువునా కాలి పోయిన నా చెల్లెలు గుర్తొచ్చింది. ఎప్పుడూ నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ పుష్టిగా పూసిన తంగేడులా ఉండేది నా చెల్లెలు. నీవు అచ్చం.. ఆమె లాగే ఉన్నావు. చిత్రం ఏమిటంటే చచ్చిపోయిన నా చెల్లెలి పేరు కూడా శ్రావణే!"

చెప్పటం కాసేపాపి కళ్ళు తుడుచుకుని మళ్ళీ చెప్పటం మొదలుపెట్టాడు ఆదిత్య.

"ఆ రోజంతా క్లాసులో నిన్ను చూస్తూనే ఉన్నాను. చచ్చిపోయిన నా చెల్లి మళ్ళీ బతికిందని సంబరపడి పోయాను. మర్నాటి నుంచీ కేవలం నిన్ను చూడటా నికే.. ఎప్పుడూ ముందు బెంచిలో కూర్చునే నేను వెనక బెంచికి మారాను. నా చెల్లెలి బర్త్‌డే ఈరోజు. అందుకే లాస్ట్ అవర్‌లో మాస్టారి పర్మిషన్ తీసుకుని బజారుకెళ్ళి పూలూ, పళ్ళూ, స్వీట్స్ కొనుక్కొచ్చాను. నీకిష్టమైతే ఇవి తీసుకో" అంటూ క్యారీబ్యాగ్ శ్రావణికందించాడు ఆదిత్య.

ఆ బ్యాగ్ అందుకుంటుంటే అప్రయత్నంగానే శ్రావణి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"ఏడుస్తున్నావా?" ఆదుర్దాగా అడిగాడు ఆదిత్య.

"లేదన్నయ్యా! ఇవి ఆనందబాష్పాలు" అంది కళ్ళు తుడుచుకుంటూ శ్రావణి.

"నాకు మళ్ళీ చెల్లి దొరికింది. ఈ క్షణం నా జీవి తంలో ఒక తీయని జ్ఞాపకంలా మిగిలిపోతుంది" శ్రావ ణిని చూస్తూ మనసులోనే అనుకున్నాడు ఆదిత్య. ■